"మీ ముఖము ద్వారా బాబా గుణాన్ని ప్రత్యక్షము చెయ్యండి, అప్పుడు ప్రత్యక్షత నగారా మ్రోగుతుంది"

ఈ రోజు బాప్ దాదా రెండు విశాల సభలను చూస్తున్నారు. ఒకటేమో, సాకార రూపములో మీరందరూ సమ్ముఖంగా ఉన్నారు, మరియు రెండవది, అవ్యక్త రూపములో ఉన్న విశాల సభను చూస్తున్నారు. నలువైపులా ఉన్న అనేకమంది పిల్లలు ఈ సమయములో అవ్యక్త రూపంలో తండ్రిని సమ్ముఖంగా చూస్తున్నారు, వింటున్నారు. రెండు సభలు ఒకదానికంటే మరొకటి ప్రియమైనవి. ఈ రోజు విశేషంగా అందరి మనసులలో బ్రహ్మాబాబా యొక్క స్మృతి ఇమర్జ్ అయి ఉంది ఎందుకంటే బ్రహ్మాబాబాకు ఈ డ్రామాలో విశేషమైన పాత్ర ఉంది. అందరికీ బ్రహ్మాబాబా పట్ల హృదయపూర్వకమైన స్నేహము ఉంది ఎందుకంటే బ్రహ్మాబాబాకు కూడా ఒక్కొక్క బిడ్డ పట్ల చాలా ప్రేమ ఉంది. ఏ విధంగా పిల్లలైన మీరు ఇక్కడ సాకారములో బ్రహ్మాబాబా యొక్క గుణాలను మరియు కర్తవ్యాలను గుర్తు చేసుకుంటారో, అలాగే బ్రహ్మాబాబా కూడా పిల్లలైన మీ విశేషతలను, సేవలను గుణగానం చేస్తారు. మరి బ్రహ్మా యొక్క అవ్యక్త ధ్వని మీ అందరి వద్దకు చేరుకుంటుందా? మీరందరూ విశేషంగా అమృతవేళ నుండి మొదలుకొని ఏవైతే మధురాతి-మధురమైన విషయాలను మాట్లాడుతారో మరియు మధురాతి-మధురమైన ఫిర్యాదులను కూడా చేస్తూ ఉంటారో, వాటిని బ్రహ్మాబాబా విని చిరునవ్వు నవ్వుతూ ఉంటారు మరియు ఏమని గుణగానం చేస్తారు? వాహ్ నా చాలా కాలం తర్వాత కలిసిన ప్రియమైన పిల్లలూ, తండ్రిని ప్రత్యక్షం చేసే పిల్లలూ వాహ్! బ్రహ్మాబాబా ఇప్పుడు పిల్లలైన మీ పట్ల ఏ శుభమైన ఆశలను పెట్టుకుంటారో తెలుసా?

నా పిల్లలు ప్రతి ఒక్కరూ తమ మూర్తి ద్వారా బాబా గుణాన్ని చూపించాలి - ఇదే బాబా కోరుకుంటున్నారు. ముఖాలు వేర్వేరుగా ఉన్నా కానీ అందరి ముఖం ద్వారా బాబా గుణము కనిపించాలి. మిమ్మల్ని ఎవరు చూసినా, మీ సంబంధములోకి ఎవరు వచ్చినా - వారు మిమ్మల్ని చూసి మిమ్మల్ని మర్చిపోవాలి, మీలో బాబా కనిపించాలి, అప్పుడే సమయ సమాప్తి జరుగుతుంది. అందరి మనసుల నుండి 'నా బాబా వచ్చేసారు, వారు నా తండ్రి' అన్న ధ్వని వెలువడాలి. బ్రహ్మాకుమారీల తండ్రి అని కాదు, వారు నా తండ్రి. ఎప్పుడైతే అందరి మనసుల నుండి 'నా బాబా' అన్న ధ్వని వెలువడుతుందో, అప్పుడే ఈ ధ్వని నలువైపులా నగారాలా మ్రోగుతుంది. సైన్స్ సాధనాలు ఏవేవైతే ఉన్నాయో, ఆ సాధనాల నుండి - 'నా బాబా వచ్చారు' అన్న ఈ నగారా మ్రోగుతూ ఉంటుంది. ఇప్పుడేదైతే చేస్తున్నారో, దానిని చాలా మంచిగా చేసారు మరియు చేస్తూ ఉన్నారు. కానీ ఇప్పుడు అందరి నగారా కలిసి మ్రోగనున్నది. ఎక్కడ విన్నా కూడా - 'రావాల్సినవారు వచ్చేసారు' అన్న ఒకటే ధ్వనిని వింటారు, దీనినే బాబా యొక్క స్పష్టమైన ప్రత్యక్షత అని అంటారు. ప్రస్తుతం పేరు ప్రసిద్ధమైంది. మొదటి అడుగుగా - బ్రహ్మాకుమారీలు-బ్రహ్మాకుమారులు మంచి పని చేస్తున్నారు అని పేరు ప్రత్యక్షమైంది. ప్రస్తుతం విద్యాలయం గురించి మరియు కార్యం గురించి, జ్ఞానం గురించి మహిమ చేస్తున్నారు, సంతోషిస్తున్నారు. అలాగే, ఇటువంటి కార్యాన్ని మరెవ్వరూ చెయ్యలేరు అని కూడా అనుకుంటూ ఉంటారు. ఇంతవరకు చేరుకున్నారు. ఈ విషయం స్పష్టమైంది, నలువైపులా ఈ విషయానికి మహిమ జరుగుతుంది. కానీ 'బాప్ దాదా వచ్చేసారు' అన్న ఈ విషయం ప్రస్తుతం ఇంకా స్పష్టమవ్వలేదు. ఇప్పుడు కొంచం-కొంచెం పరదా తెరుచుకోవటం మొదలయ్యింది కానీ స్పష్టంగా తెరుచుకోలేదు. వీరికి బ్యాక్ బోన్ గా ఎవరో అథారిటీ ఉన్నారు అన్న విషయం తెలుసు కానీ - వారే బాప్ దాదా అని, మేము కూడా ఆ తండ్రి నుండి వారసత్వం తీసుకోవాలి అని ఉల్లాస-ఉత్సాహాలతో అనుకోవడంలో అడ్డుగోడ ఉంది. ఇప్పుడు అది జరగాల్సి ఉంది. ఒక అడుగైతే వేస్తున్నారు, అదే సహయోగమనే అడుగు. ఒక అడుగు వేయటం మొదలయ్యింది, సహయోగము ఇవ్వాలి అన్న ప్రేరణ లోపల నుండి రావటం మొదలయ్యింది, ఇప్పుడు రెండవ అడుగు ఏమిటంటే - స్వయం వారసత్వం తీసుకోవాలి అన్న ఉత్సాహములోకి రావాలి. ఎప్పుడైతే ఈ రెండు అడుగులు కలుస్తాయో, అప్పుడు నలువైపులా బాజాలు మ్రోగుతాయి. ఏ బాజాలు? నా బాబా. నీ బాబా కాదు, నా బాబా. ఏ విధంగా కార్యం గురించి మహిమ చేస్తారో, అలా చేసేవారు-చేయించేవారు అయిన బాబా మహిమను చాలా సంతోషంగా ఊగిపోతూ పాడాలి. ఇది జరిగేదే ఉంది. మీకు కూడా ఈ దృశ్యము కళ్ళ ముందుకు, మనసులోకి, బుద్ధిలోకి వస్తూ ఉంది కదా! ఎందుకంటే పిల్లలందరికీ వారసత్వాన్ని ఇచ్చేందుకని బాబా మరియు దాదా వచ్చారు. ముక్తి కావచ్చు, జీవన్ముక్తి కావచ్చు, కానీ వారసత్వమైతే తప్పకుండా లభించాల్సిందే. ఎవ్వరూ వంచితులుగా ఉండరు ఎందుకంటే బాబా అనంతమైన యజమాని, అనంతమైన

తండ్రి. కావున అనంతములో అందరూ వారసత్వం తీసుకోవాల్సిందే. యోగబలం ద్వారా తమ జన్మ-జన్మల పాపాలను తొలగించుకోలేకపోవచ్చు కానీ కేవలం బాబా వచ్చారు అని ఈ మాత్రం తెలుసుకున్నా సరే, ఇలా ఎంతోకొంత తెలుసుకోవటం వలన వారసత్వానికి అధికారులుగా తప్పకుండా అవుతారు. కనుక ఏ విధంగా బాబాకు అనంతమైన వారసత్వం ఇవ్వాలి అన్న సంకల్పం ఉందో, మరియు అది నిశ్చితముగా జరిగేదే ఉందో, అదే విధంగా మీ అందరి మనసులలో - మన సోదరీ-సోదరులందరూ అనంతమైన వారసత్వానికి అధికారులుగా అవ్వాలి అనే శుభ భావన, శుభ కామన ఉత్పన్నమవుతుందా? మరి ఈ శుభ భావనను మరియు శుభ కామనను ప్రత్యక్ష రూపంలోకి ఎప్పుడు తీసుకొస్తారు? దీనికి సంబంధించిన డేట్ను ముందుగానే మీ మనసులో ఫిక్స్ చేసుకోండి, సంగఠన కంటే ముందు మనసులో ఫిక్స్ చేసుకోండి, ఆ తర్వాత సంగఠనలో ఫిక్స్ చేయండి, అప్పుడిక వినాశనం యొక్క డేట్ దానంతట అదే స్పష్టమవుతుంది, దాని గురించి చింత చేయకండి. దయ కలుగుతుందా లేక మేమైతే అధికారులుగా అయిపోయాము కదా అని ఈ అనందములోనే ఉంటున్నారా? ఆనందంలో ఉండండి, ఇదైతే చాలా మంచిదే, కానీ దయార్ధహృదయుడైన బాబా పిల్లలు ఇప్పుడు అనంతములో అందరిపైనా దయ చూపించండి. ఎప్పుడైతే ఇతరులపై దయ కలుగుతుందో, అప్పుడు మొదట స్వయంపై దయ కలుగుతుంది. అప్పుడిక ఆ ఒకటే చిన్న విషయం గురించి మీరు ఏదైతే పురుషార్థం చేయాల్సి వస్తుందో, అది ఇక చేయాల్సిన అవసరం ఉండదు. మాస్టర్ దయార్ధ హృదయులుగా, మాస్టర్ దయాళువుగా, మర్సిఫుల్ గా అవ్వండి. ఈ గుణాన్ని ఇమర్జ్ చేయండి. ఇతరులపై దయ చూపించటంతో స్వయంపై దానంతటదే దయ కలుగుతుంది.

బాప్ దాదా ఇంతకుముందు కూడా వినిపించారు - బాప్ దాదాకు పిల్లలలోని ఏ విషయము మంచిగా అనిపించదో తెలుసా? బాప్ దాదాకు పిల్లలు కష్టపడటము లేక పదే-పదే యుద్ధం చెయ్యటం, ఇది మంచిగా అనిపించదు. బాబా కూడా - ఓ నా యోగీ పిల్లలూ అనే అంటారు, అంతేకానీ యుద్ధం చేసే పిల్లలు అని అనరు. యోగీ పిల్లలు అని అంటారు. మరి యోగీ పిల్లల పని ఏమిటి? యుద్ధం చెయ్యటమా? యుద్ధం చెయ్యటం మంచిగా అనిపిస్తుందా? వ్యాకులపడతారు కూడా మరియు యుద్ధం కూడా చేస్తూ ఉంటారు. యుద్ధము చెయ్యము అని ఈ రోజు ప్రతిజ్ఞ చేస్తారు, మళ్ళీ కొంత సమయము తర్వాత యోగీకి బదులుగా యుద్ధం చేసేవారిగా అయిపోతారు. ఎందుకిలా? బాప్ దాదా అనుకుంటారు - పిల్లలకు యోగం పట్ల ప్రేమ తక్కువ ఉంది, యుద్ధం పట్ల ప్రేమ ఎక్కువ ఉంది. మరి ఈ రోజు నుండి ఏం చేస్తారు? యోధులుగా అవుతారా లేక నిరంతర యోగులుగా అవుతారా?

ఎన్ని జనవరి 18 తారీఖులు గడిచిపోయాయి అన్నదానిని బాప్ దాదా చూసారు! మరియు విశేషంగా బ్రహ్మాబాబా పిల్లలైన మిమ్మల్ని ఆహ్వానిస్తున్నారు - నా పిల్లలూ, సమానులుగా అయ్యి వతనంలోకి రండి. వతనము మంచిగా అనిపించదా? యుద్ధం చెయ్యటమే మంచిగా అనిపిస్తుందా? యుద్ధం చెయ్యకండి. ఈ రోజు నుండి యుద్ధం చెయ్యటాన్ని ఆపు చేయండి. చెయ్యగలరా? హాజీ అని చెప్పండి. మళ్ళీ అక్కడకు వెళ్ళి - మాయ వచ్చేసింది, యుద్ధం చేసి దానిని తరిమేసాము అని ఉత్తరాలను వ్రాయకండి. కొంతమందికి స్వయానికి సంబంధించిన మాయ వస్తుంది మరియు కొంతమంది ఇతరుల మాయను చూసి స్వయం మాయ ప్రభావంలోకి వచ్చేస్తారు. ఇదెందుకు, ఇదేమిటి... ఇతరుల యొక్క ఈ మాయను తమలోకి తీసుకువస్తారు. ఇలా కూడా చెయ్యకండి. మాయ నుండి విడిపించటము బాబా పని, మీరు స్వ పురుషార్థములో తీవ్రంగా అవ్వండి, అప్పుడు మీ వైబ్రేషన్ల ద్వారా, వృత్తి ద్వారా, శుభ భావన ద్వారా ఇతరుల మాయ సహజముగానే పారిపోతుంది. ఒకవేళ ఎందుకు, ఏమిటిలోకి వెళ్ళినట్లయితే మీ మాయా పోదు, అలాగే ఇతరులది పోదు. ఎలాగైతే కొత్త సంవత్సరంలో పాత సంవత్సరానికి వీడ్కోలు ఇచ్చారో, ఇప్పుడు 1996 అని అనరు, 97 అని అంటారు కదా! ఒకవేళ ఎవరైనా పొరపాటున 96 అని అంటే మీరు - 96 కాదు, 97 అని అంటారు. అలాగే ఈ రోజు ఎందుకు-ఏమిటి, ఇలా-అలా అన్న మాటలకు వీడ్కోలు ఇవ్వండి. ప్రశ్నార్థకం పెట్టకండి. బిందువు పెట్టండి, లేదంటే ప్రశ్నార్థకం పెట్టిన వెంటనే వ్యర్థ ఖాతా ఆరంభమవుతుంది. మరియు ఎప్పుడైతే వ్యర్థ ఖాతా ఆరంభమవుతుందో, అప్పుడు సమర్థత సమాప్తమైపోతుంది. మరియు ఎక్కడైతే సమర్థత సమాప్తమైపోతుందో, అక్కడ మాయ రకరకాల రూపాలతో, రకరకాల పరిస్థితుల ద్వారా తన కస్టమర్లుగా చేసుకుంటుంది. అప్పుడు ఎలా అవుతారు? యోగులుగానా లేక యోధులుగానా? యోధులుగా అవ్వకండి. దృఢ ప్రతిజ్ఞను చేసారా? లేక బాప్ దాదా చెప్పినందుకు సరే అని అన్నారా? దృఢంగా చేసారా? మళ్ళీ మీ దేశానికి వెళ్ళిన తర్వాత కాస్త కచ్చాగా అవుతారా? శక్తులు ఏమంటారు? అవుతారా, అవ్వరా? అందరూ 'సరే' అని అనటం లేదు, అంటే స్వయంపై కొద్దిగా అనుమానము ఉంది. (అందరూ హాజీ అన్నారు) చూసుకోండి, టి.వి.లో మీ ఫోటో తీయబడుతుంది! తర్వాత బాప్ దాదా ఆ టి.వి. క్యాసెట్ ను పంపిస్తారు ఎందుకంటే బాబాకు పిల్లలు ప్రతి ఒక్కరి పట్ల - వారు కొత్తవారైనా లేక పాతవారైనా కానీ, ఎవరైతే మనస్ఫూర్తిగా 'నా

బాబా' అని అన్నారో, కేవలము అనటమే కాదు కానీ అంగీకరించారు మరియు అంగీకరించి నడుచుకుంటున్నారో, ఆ ప్రతి ఒక్కరిపై బాబాకు హృదయపూర్వకమైన ప్రేమ ఉంది, నామమాత్రమైన ప్రేమ కాదు.

బాప్ దాదా చాలామంది పిల్లల స్థితిని చూస్తారు - ఈ రోజు అంటారు, బాబా, ఓ నా బాబా, ఓ మధురమైన బాబా, ఏమని చెప్పను, ఏమని చెప్పకుండా ఉండను... మీరే నా ప్రపంచము, ఇలా చాలా మధురాతి-మధురమైన మాటలు మాట్లాడుతారు. మళ్ళీ రెండు-నాలుగు గంటల తర్వాత ఏదైనా విషయం వచ్చిందంటే భూతము వచ్చేస్తుంది. విషయము రాదు, భూతము వస్తుంది. బాప్ దాదా వద్ద అందరివి భూతము లాంటి ఫోటోలు కూడా ఉన్నాయి. చూడండి, భూతనాథుని స్మృతిచిహ్నము కూడా ఒకటి ఉంది. కనుక బాప్ దాదా భూతాలను కూడా చూస్తున్నారు - ఎక్కడి నుండి వచ్చాయి, ఎలా వచ్చాయి మరియు ఎలా తరిమేస్తున్నారు. ఈ ఆటను కూడా చూస్తూ ఉంటారు. కొందరైతే గాభరా పడి నిరుత్సాహులుగా కూడా అయిపోతారు. అప్పుడు బాప్ దాదాకు - ఇటువంటివారికి ఎవరో ఒకరి ద్వారా సంజీవని మూలికను తినిపించి మళ్ళీ బ్రతికించాలి అన్న శుభ సంకల్పమే వస్తుంది. కానీ వారు ఎంతగా మూర్ఛితులైపోతారంటే సంజీవనీ మూలిక వైపు చూడను కూడా చూడరు. ఇలా చెయ్యకండి. మొత్తం స్పృహ కోల్పోవద్దు, కాస్త ఉంచుకోండి. కొద్దిగా స్పృహ ఉన్నా కూడా రక్షింపబడతారు.

బాప్ దాదా ఇంతకుముందు కూడా వినిపించారు - ఫైనల్ చదువులో పిల్లలు ప్రతి ఒక్కరు మూడు సర్టిఫికేట్లను తీసుకోవాలి - ఒకటేమో స్వయము స్వయముతో సంతుష్టంగా ఉండే సర్టిఫికేట్ మరియు రెండవది బాప్ దాదా నుండి సర్టిఫికేట్ మరియు మూడవది పరివారములో సంబంధ-సంపర్కములోకి వచ్చేవారి నుండి సర్టిఫికేట్. ఈ మూడు సర్టిఫికేట్లు ఎప్పుడైతే లభిస్తాయో, అప్పుడు చదువు పూర్తయ్యిందని భావించవచ్చు. బాప్ దాదా అయితే మాతో సంతుష్టంగా ఉన్నారు కదా అని భావించవద్దు. మూడు సర్టిఫికేట్ లు కావాలి, ఒకటి సరిపోదు. కనుక చెక్ చేసుకోండి - మూడు సర్టిఫికేట్లలో ఎన్ని సర్టిఫికేట్లు లభించాయి? బాబా లేకపోయినా కూడా ఏమీ లభించదు. కానీ పరివారము వారి సంతుష్టతా సర్టిఫికేట్ ద్వారా కూడా చాలా లభిస్తుంది. పరివారములో ఎంతమంది ఆత్మల నుండైతే సర్టిఫికేట్ లభిస్తుందో, ఎంతమంది బ్రాహ్మణులు సంతుష్టంగా ఉంటారో, అంతగానే భక్తులు కూడా మీ పూజను సంతుష్టతతో చేస్తారు, ఏదో చేసామంటే చేసాము అన్నట్లు మొక్కుబడిగా చెయ్యరు, మనస్ఫూర్తిగా చేస్తారు. కనుక ఇక్కడ బ్రాహ్మణ జీవితములో ఎంతమంది బ్రాహ్మణులకు మీ పట్ల స్నేహము, గౌరవము ఉంటాయో, మనస్ఫూర్తిగా సంతుష్టులవుతారో, అంతగానే పూజ్యులుగా అవుతారు. పూజ్యుల పట్ల స్నేహము మరియు గౌరవము ఉంటుంది. కనుక ఎప్పుడెప్పుడైతే జడ చిత్రాల పూజ జరుగుతుందో, అప్పుడు ఆ చిత్రాలకు అంతే స్నేహము మరియు గౌరవము లభిస్తాయి. మొత్తం కల్పమంతటి ప్రారబ్ధాన్ని ఇప్పుడే తయారుచేసుకోవాలి. కేవలం అర్ధకల్పపు రాజ్య ప్రారబ్ధమే కాదు, పూజ్య ప్రారబ్ధము కూడా ఇప్పుడే తయారవుతుంది. బాబా ద్వారా మా పని జరిగిపోతుంది కదా అని అనుకోకండి. అలా కాదు. బాబాకు పరివారము పట్ల ఎంత ప్రేమ ఉంటుంది. కావున ఫాలో ఫాదర్ చేయండి. బ్రహ్మాబాబాను చూసారు, పిల్లలు ఎటువంటి వారైనా కానీ, శిక్షణాదాతగా అయ్యి శిక్షణను కూడా ఇచ్చేవారు కానీ శిక్షణతోపాటు మనసులో ప్రేమను కూడా పెట్టుకునేవారు. అలాగే, ప్రేమ అంటే బాహువులతో చూపించే ప్రేమ కాదు, కానీ ప్రేమకు గుర్తు - తమ శుభ భావన మరియు శుభ కామన ద్వారా మాయకు వశమై ఉన్న ఎటువంటి ఆత్మనైనా పరివర్తన చెయ్యటము. ఎవరైనా కానీ, ఎటువంటివారైనా కానీ ద్వేష భావము రాకూడదు. వీరైతే మారనే మారరు, వీరు ఇంతే అని అనుకోకూడదు. అలా కాదు. ఇప్పుడు దయార్ద్ర హృదయులుగా అయ్యే అవసరము ఉంది ఎందుకంటే చాలామంది పిల్లలు బలహీనంగా ఉన్న కారణంగా తమ శక్తి ద్వారా ఏదైనా పెద్ద సమస్యను దాటలేకపోతే, మీరు సహయోగులుగా అవ్వండి. దేని ద్వారా? కేవలం శిక్షణ ద్వారానే కాదు, ఈ రోజుల్లో ప్రేమ మరియు శుభ భావన లేకుండా శిక్షణ రూపంలో చెప్తే ఎవరూ వినలేరు. ఇది ఫైనల్ రిజల్టు, శిక్షణ పని చెయ్యదు కానీ శిక్షణతోపాటు శుభ భావన, దయార్ద్రహృదయము, ఇవి సహజంగా పని చేస్తాయి. ఏ విధంగా బ్రహ్మాబాబాను చూసారు, ఈ రోజు ఈ బిడ్డ పొరపాటు చేసారని బాబాకు తెలుస్తుంది కూడా, అయినా ఆ బిడ్డకు శిక్షణను ఒక పద్ధతితో, యుక్తితో ఇచ్చేవారు, అంతేకాక వారిని ఎంతగానో ప్రేమించేవారు కూడా. తద్వారా బాబాకు వారిపై ప్రేమ ఉందని వారు అర్థం చేసుకునేవారు మరియు ఆ ప్రేమలో తమ పొరపాటును అనుభవం చేసుకునే శక్తి కూడా వారికి వస్తుంది. ఈ రోజు బ్రహ్మాబాబాను చాలా గుర్తు చేసుకున్నారు కదా! కనుక ఫాలో ఫాదర్ చేయండి. బాబా సమానంగా అయ్యే ధైర్యము ఉందా? మీ ధైర్యానికి అభినందనలు. బాప్ దాదా మీ హృదయంలోని చప్పట్లను ముందే వినేస్తారు, మీరు సంతోషంతో చప్పట్లు కొడతారు కానీ బాబాకు మీ హృదయంలోని చప్పట్లు ముందు చేరుకుంటాయి.

బాప్ దాదా కూడా ఒక సరదా విషయాన్ని వినిపిస్తారు. బ్రహ్మాబాబా యొక్క ఆత్మిక సంభాషణ జరిగింది! నాకు ఒక విషయంలో డేట్ కాన్షస్నెస్ (తారీఖును తెలుసుకోవాలన్న కోరిక) ఉంది అని బ్రహ్మాబాబా అన్నారు. డేట్ కాన్షస్నెస్ కలవారిగా అవ్వవద్దు అని పిల్లలతో అంటారు, కానీ బ్రహ్మాబాబా ఒక విషయంలో డేట్ కాన్షస్ గా ఉన్నారు, అది దేనికి సంబంధించిన డేట్? నా పిల్లలు ప్రతి ఒక్కరూ జీవన్ముక్తులుగా ఎప్పుడు అవుతారు! అంతిమంలో జీవన్ముక్తులుగా అవుతాము అని అనుకోవద్దు, అలా కాదు. బహుకాలపు జీవన్ముక్త స్థితి యొక్క అభ్యాసము బహుకాలపు జీవన్ముక్త రాజ్య భాగ్యానికి అధికారులుగా చేస్తుంది. దానికన్నా ముందు మీరు ఇప్పుడు జీవన్ముక్తులుగా అయినట్లయితే జీవన్ముక్త స్థితి కల మీ ప్రభావము జీవనబంధనములో ఉన్న ఆత్మల బంధనాన్ని సమాప్తం చేస్తుంది. మరి ఈ సేవ చెయ్యరా? చెయ్యాలి కదా! మరి మీరు బ్రహ్మాబాబాకు ఉన్న డేట్ కాన్షస్నెస్ కు జవాబు ఇవ్వండి. ఎటువంటి బంధనమూ లేకుండా అందరూ జీవన్ముక్తులుగా అయ్యే ఆ డేట్ ఎప్పుడు వస్తుంది? బంధనాల యొక్క పెద్ద లిస్టును వర్ణిస్తారు, క్లాసులు చేయించేటప్పుడు బంధనాల యొక్క పెద్ద పొడవాటి లిస్టును తయారుచేస్తారు, కానీ బాబా అంటారు - అన్ని బంధనాలలోకల్లా మొదటి బంధనము దేహ భానము యొక్క బంధనము. దాని నుండి విముక్తులుగా అవ్వండి. దేహమే లేనట్లయితే ఇతర బంధనాలు స్వతహాగానే సమాప్తమైపోతాయి. మిమ్మల్ని మీరు వర్తమాన సమయంలో - నేను టీచర్ ను, నేను స్టూడెంట్ ను, నేను సేవాధారిని అని భావించేందుకు బదులుగా అమృతవేళ నుండే ఈ అభ్యాసం చెయ్యండి - నేను శ్రేష్ఠ ఆత్మను, ఈ పాత ప్రపంచంలోకి, పాత శరీరంలోకి సేవ కొరకు పై నుండి వచ్చాను. నేను ఆత్మను, ఈ పాఠాన్ని ఇప్పుడు ఇంకా పక్కా చెయ్యండి. మీరు ఆత్మ భానాన్ని ధారణ చేసినట్లయితే ఈ ఆత్మిక భానము అనేది మాయ భానాన్ని సదా కొరకు సమాప్తం చేస్తుంది. కానీ ఆత్మ భానము అనేది ఇప్పుడు నడుస్తూ-తిరుగుతూ స్మృతిలో ఉండాలి, అది ఇప్పుడింకా ఎక్కువ ఉండాలి. బ్రహ్మాబాబా ఆత్మ పాఠాన్ని ఆది నుండి ఎంత పక్కా చేసుకున్నారు! గోడలపై కూడా - నేను ఆత్మను, పరివారమువారు కూడా ఆత్మలు, ప్రతి ఒక్కరి పేరుతో గోడలపై వ్రాసి కూడా ఈ పాఠాన్ని పక్కా చేసుకున్నారు. నేనూ ఆత్మను, వీరు కూడా ఆత్మ, వారు కూడా ఆత్మ అని డైరీలు నింపేసారు. మీరు ఆత్మ పాఠాన్ని ఇంతగా పక్కా చేసుకున్నారా? నేను సేవాధారిని అన్న పాఠాన్ని కొద్దిగా పక్కా చేసుకున్నట్లు ఉన్నారు కానీ ఆత్మనైన నేను సేవాధారిని అన్నది పక్కా అయినట్లయితే జీవన్ముక్తులుగా అయిపోతారు. ప్రతి రోజు శరీరంలోకి పై నుండి అవతరించండి, నేను అవతారమును, ఈ శరీరంలో అవతరించిన ఆత్మను, ఇలా అనుకున్నట్లయితే ఇక యుద్ధము చెయ్యవలసిన అవసరముండదు. ఆత్మ బిందువు కదా? కనుక అన్ని విషయాలకు బిందువు పడుతుంది. ఎటువంటి ఆత్మను? రోజు ఏదైనా ఒక కొత్త-కొత్త టైటిల్ ను స్మృతిలో పెట్టుకోండి. మీ వద్ద ఎన్నో టైటిల్స్ యొక్క లిస్ట్ అయితే ఉంది కదా. నేను ఇటువంటి శ్రేష్ఠ ఆత్మను అని ప్రతిరోజు కొత్త టైటిల్ ను స్మృతిలో పెట్టుకోండి. ఇది సహజమా లేక కష్టమా? ఆత్మ బిందువు రూపంలో ఉంటుంది కనుక డ్రామా బిందువు కూడా ఉపయోగపడుతుంది మరియు సమస్యలకు కూడా సెకెండులో బిందువు పెట్టగలుగుతారు మరియు బిందువుగా అయ్యి పరంధామానికి బిందువుగా వెళ్ళగలరు. పరంధామానికి వెళ్ళాలా లేక డైరెక్టుగా స్వర్గములోకి వెళ్ళిపోతారా? ఎక్కడికి వెళ్తారు? ముందుగా ఇంటికి వెళ్తారా లేక రాజ్యములోకి వెళ్తారా? బాబాతోపాటు ఇంటివరకైతే వెళ్ళాలి కదా లేక డైరెక్టుగా రాజ్యములోకి వెళ్ళిపోతారా, బాబాను అడగరా! కావున బిందువైన బాబాతోపాటు బిందువుగా అయ్యి ముందు ఇంటికి వెళ్ళాలి. రాజ్యము యొక్క పాస్ పోర్ట్ ఊరికే అలా లభించదు. పరంధామము నుండి రాజధానికి వెళ్ళే పాస్ పోర్ట్ ఆటోమెటిక్ గా లభిస్తుంది, అది ఎవ్వరూ ఇవ్వవలసిన అవసరం లేదు. ఎంతగా సమీపంగా ఉంటారో అంతగా నంబరువారుగా పరంధామము నుండి రాజ్యములోకి వస్తారు, పరంధామము నుండి మొదట ఏ ఆత్మ వెళ్తుంది? మీరు ఎవరితోపాటు వెళ్తారు? బ్రహ్మాబాబాతోపాటు వెళ్తారు! అందరూ రాజ్యములోకి కూడా కలిసి వెళ్తారా లేక రెండవ, మూడవ జన్మలోకి వస్తారా? వెళ్ళాలి కదా? ప్రేమ ఉంది కదా? బ్రహ్మాబాబానైతే వదలరు కదా, బాబాతోపాటు వెళ్తారా? మరి బాప్ దాదాకు డేట్ చెప్తారా, చెప్పరా? (బాప్ దాదా చెప్పాలి) బాప్ దాదా అయితే ఇప్పుడే తయారవ్వండి అని అంటారు. అప్పుడు బాబా కూడా డేట్ కాన్షస్ నుండి మారిపోతారు. చూడండి, బ్రహ్మాబాబా రేపటి గురించి ఆలోచించారా? త్వరిత దానము, మహాదానము చేసారు. తీవ్ర పురుషార్థము, మొదటి పురుషార్థము చేసారు. రేపును చూడలేదు. రేపు ఏమవుతుంది, పరివారము ఎలా నడుస్తుంది! అని ఆలోచించారా? ఏదైతే ఈ రోజు జరుగుతూ ఉందో అదీ మంచిది మరియు రేపు ఏదైతే జరగబోతుందో అది కూడా మంచిదే అనుకున్నారు. కనుకనే త్వరిత దానము మహాదానము చేసి మహాపుణ్యాన్ని సంపాదించారు మరియు మొదటి నెంబరులో మహాన్ గా అయ్యారు. ఇప్పుడు పిల్లలు త్వరిత దానము చేసేవారిగా అవ్వాలి. సంకల్పము చేసిన వెంటనే దానము చేసి మహాబలి అవ్వాలి. మొదటి డివిజన్ లోకి ఎవరు వస్తారు అని చేతులు ఎత్తిస్తే అందరూ చేతులెత్తుతారు. ఇప్పుడు ఎత్తించినా అందరూ ఎత్తుతారు. ఎవ్వరూ చేతులు దించరు అన్నది బాప్ దాదాకు తెలుసు. మొదటి డివిజన్ లోకి రావాలన్నప్పుడు మొదటి నంబరులో ఉన్నవారిని ఫాలో అయితే చెయ్యండి. ఫాలో చెయ్యటము సహజము, కేవలం బ్రహ్మాబాబా

అడుగులో అడుగు వెయ్యండి, కాపీ చెయ్యండి. కాపీ చెయ్యటము వస్తుందా, రాదా! ఫాలో చెయ్యటము వస్తుందా? మరి ఫాలో చెయ్యండి. ఇక చేయడానికి వేరే ఏముంది! అచ్ఛా.

ఇప్పటికిప్పుడే ఎవరైతే కూర్చుని ఉన్నారో, అందరూ ఒక్క క్షణములో అశరీరీ ఆత్మిక స్థితిలో స్థితులవ్వండి. శరీర భానములోకి రాకండి. ఆత్మ, పరమాత్మతో మిలనము చేసుకుంటూ ఉంది. (బాప్ దాదా డ్రిల్ చేయించారు) ఈ అభ్యాసాన్ని పదే-పదే కర్మలు చేస్తున్నప్పుడు చేస్తూ ఉండండి. స్విచ్ ఆన్ చేసారు మరియు క్షణములో అశరీరిగా అయ్యారు... ఈ అభ్యాసము కర్మాతీత స్థితిని అనుభవము చేయిస్తుంది.

నలువైపులా ఉన్న సదా సమర్థ ఆత్మలకు, సదా బాప్ దాదాను అనుసరించే సహజ పురుషార్థీ పిల్లలకు, సదా ఒక్క బాబాయే అని అనుకునేవారికి, ఏకాగ్ర బుద్ధి కలవారికి, ఏకరస స్థితిలో స్థితులై ఉండేవారికి, బిందువుగా అయ్యి బిందువైన బాబాతోపాటు వెళ్ళేవారికి, ఇటువంటి బాబా స్నేహీలు, సహయోగులు, సేవాధారులు అయిన పిల్లలందరికీ బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు నమస్తే.

వరదానము:- అవినాశీ సౌభాగ్యము మరియు భాగ్యము యొక్క తిలకధారి నుండి భవిష్య రాజ్య తిలకధారీ భవ
సంగమయుగములో దేవాదిదేవుని సౌభాగ్యము మరియు పరమాత్మ లేక ఈశ్వరీయ సంతానము అనే భాగ్యము యొక్క తిలకము ప్రాప్తిస్తాయి. ఒకవేళ ఈ సౌభాగ్యము మరియు భాగ్యము యొక్క తిలకము అవినాశీగా ఉన్నట్లయితే, మాయ ఈ తిలకాన్ని తొలగించకపోతే, ఇక్కడి సౌభాగ్యము మరియు భాగ్యము యొక్క తిలకధారుల నుండి భవిష్య రాజ్య తిలకధారులుగా అవుతారు. ప్రతి జన్మలో రాజ్యతిలకపు ఉత్సవము ఉంటుంది. రాజుతోపాటు రాయల్ ఫ్యామిలీవారి తిలకధారణ దివసము కూడా జరుపుకోబడుతుంది.

స్లోగన్:- సదా ఒక్కరి స్నేహములో నిమగ్నమై ఉన్నట్లయితే ఈ ప్రేమ శ్రమను సమాప్తము చేస్తుంది.